

చెహోవ్ కథ

# పనిపిల్ల




రష్యన్‌మూలం: చెహోవ్
తెలుగు గొంతు: కరుణారుణ

గదిలో పచార్లు చేస్తూ, మూడో సంవత్సరం వైద్య విద్యార్థి స్టెపాన్, పాఠాలు బట్టీ పడుతున్నాడు. బిగ్గరగా చదవటం వల్ల గొంతెండుకు పోయింది. నుదురు చమట పట్టింది.

పాతికేళ్ల పనిపిల్ల అన్యూటా కిటికీ దగ్గిర స్టూలుమీద కూర్చుని షర్టు గుండీలు కుడుతున్నది. మధ్యాహ్నం రెండైంది. గదంతా చిందరవందరగా వుంది. బ్లాంకెట్, దిళ్లు, పుస్తకాలు, సిగరెట్టు పీకలు, దుస్తులు ఎక్కడివక్కడే పడున్నాయి.

"కుడి వూపిరితిత్తికి మూడు భాగాలుంటాయి. పైభాగం తొరాసిక్ కేవిటీలోని అయిదవ రిబ్‌దాకా మరియు వెనక స్టినా స్కాపులేదాకా... స్టెపాన్ కంఠస్థం చేస్తూనే వున్నాడు.

తిరుగుతూనే, కళ్లు మూసుకుని, ఒకసారి ఊపిరితిత్తిని వూహించుకోవటానికి ప్రయత్నించాడు. ఊహాచిత్రం స్పష్టంగా కన్పించకపోవడంతో, తన వక్కటెముకలు తడిమి చూసుకున్నాడు.

అన్యూటా అస్తిపంజరానికేమీ తీసిపోదు. కుడుతున్న షర్టు కిందపెట్టి, బ్లౌజు విప్పి నిల్చుంది. స్టెపాన్ తడుముతూ రిబ్స్‌ని లెక్కపెట్టాడు.

"ఏదీ ఫస్ట్ రిబ్... తగలటంలేదే. ఓహో, అది కాలర్ బోన్ వెనకాల వుంటుంది గదూ... ఆఁ. ఇది బహుశా రెండోది.... మూడు... నాలుగు... అది సరే, ఎందుకంత వణుకుతున్నావు?"

"మీ వేళ్లు చల్లగా వున్నాయండి."

"ఫరవాలేదులే. కాస్త చలినోర్చుకుంటే ఆరోగ్యమేం పాడవదు... నువ్వు సన్నగా వుండటం వల్ల నాకెంత లాభమో చూశావా"... కాని యిది రెండు... మూడు... కన్ఫ్యూజన్‌గా వుంది. ఇంకా స్పష్టంగా కనిపించటం లేదు. బొగ్గుతో గీసి చూస్తే కాని తెలిసేట్టు లేదు. "బొగ్గేదీ?"

వైద్య విద్యార్థి స్టెపాన్ బొగ్గుతో ఆమె వక్కటెముకల మీద గీసాడు.

"గుడ్" ఇప్పుడు బాగుంది. ఏదీ, ఒక్కసారి నొక్కి చూస్తాను."

అన్యూటా లేచి నిల్చుంది. కొంకర్లుపొయ్యే చలికి పెదాలు, ముక్కు, వేళ్లు నీలిరంగుకు మారాయి. కాని బట్టీపట్టడంలో మునిగిన స్టెపాన్ అన్యూటా పరిస్థితిని అర్థం చేసుకునే స్థితిలో లేడు. బొగ్గుగీతలు స్పష్టంగా

కనిపిస్తున్నాయి. నొక్కి చూస్తే ఎముకలు తగుల్తున్నాయి.

"అలాగే నిల్చో. గీతలు చెరిపేసుకోవద్దు. మరి కాస్సేపు పరిశీలించనీ."

మళ్లీ చదువుతూ పచార్లు ప్రారంభించాడు. వల్లటి గీతల పచ్చబొట్టు వేయించుకొన్నట్టుగా చలికి గడ్డకట్టుకుపోతూ అన్యూటా నిల్చుంది. అన్యూటాకు ఆలోచించగలిగే శక్తి ఎక్కువగా లేదు గాని....

ఆరేడేళ్లనించీ ఎక్కడోచోట పనిచేస్తూనే గడుపుతున్నది. స్టెపాన్ లాంటి వాళ్లను చాలామందిని చూసింది. వాళ్లంతా పెద్దవాళ్లైపోయారు. ఇప్పుడు తను వాళ్లకు జ్ఞాపకముంటుందా? ఒకడు పారిస్‌లో వున్నాడు. మరో యిద్దరు డాక్టర్లు. ఒకడు ఆర్టిస్టు. మరొకడు ప్రొఫెసరట. త్వరలోనే స్టెపాన్ కూడా చదువు ముగించి ఘరానా మనుషుల్లో కలిసిపోతాడు. బంగారు భవిష్యత్తు సరేగాని ప్రస్తుతానికి కాల్చటానికింత పొగాకూ, తాగటానికింత టీ కూడా లేవే. శక్కర కూడా ఒకటి రెండు స్పూన్లకన్నా ఎక్కువ లేదు. ఈ షర్టు త్వరగా ముగించి ఇచ్చి, వచ్చిన కూలీ డబ్బుల్తో యివన్నీ కొనుక్కురావాలి.

తలుపు తట్టిన చప్పుడు.

అన్యూటా గబుక్కున శాలువా వొంటినిండా కప్పుకొంది.

బొమ్మలువేసే ఫెటిసోవ్ వచ్చాడు.

"నీ పనిమనిషిని నాక్కాస్త అరువివ్వకూడదూ! మోడల్స్ ఎవరూ దొరకలేదు. పెయింటింగ్ పూర్తికాగానే రెండు గంటల్లో వాపసు చేస్తాను."

" ఒకే. నిరభ్యంతరంగా తీసికెళ్లు." అన్నాడు స్టెపాన్.

"అలాంటి పని నేను చెయ్యను." అంది అన్యూటా.

"నాకోసం కాదు. కళ కోసం" అన్నాడు చిత్రకారుడు.

అన్యూటా డ్రెస్ వేసుకుంది.

"ఏం బొమ్మ వేస్తున్నావు?"

"ఆలోచనల్ని రేఖల్లో పట్టుకోవటానికి ప్రయత్నిస్తున్నాను. కాని మంచి మోడల్స్ దొరకటం లేదు. నిన్న వచ్చిన మనిషి కాళ్లు బ్లూగా వున్నాయి. బూట్లూ, సాక్సూ లేకపోవటం వల్ల చలికి బ్లూగా మారాయట. ఇదంతా నీకెందుకులే, బాగా చదువుకో.

"మెడిసిన్ అంటే మాటలనుకున్నావేమిటి?"

"స్టెపాన్. ఇదేం గదోయ్, పశువుల దొడ్డిలాగుంది..."

"ఏం చెయ్యను మరీ, మానాన్న పంపించే పన్నెండు రూబుల్లలో యింతకన్నా ఏం వస్తుంది మరి."

అన్యూటా వెళ్లిన కాసేపటికి స్టెపాన్‌కు నిద్రముంచుకొచ్చింది.

మరోగంట తర్వాత లేచి చూస్తే గది నిజంగానే దుర్భరంగా కనిపించింది. ఇదేం బతుకు! చదువు ముగిసి, ప్రాక్టీసు ప్రారంభించిన తర్వాత, పెద్ద పెద్ద భవంతుల్లో సోఫాల మీద కూర్చుని, బంగారు బాతులాంటి భార్యపక్కన,

# కరిశ్మ కొత్త బాయ్ ఫ్రెండ్

**రా**జ్ కపూర్ మనవరాలూ, అమితాభ్ బచ్చన్ కుమారుడూ పెళ్లి చేసుకుని ఆ రెండు చరిత్రాత్మకకుటుంబాలనూ కలుపుతారని ఆశించిన పరిశ్రమకూ, అభిమానులకూ, వారు విడిపోవటంతో నిరాశే కలిగింది. కానీ ఇప్పుడు సంజయ్ అనే ఆటో మొబైల్ స్పేర్ పార్ట్స్ వ్యాపారం చేసే వ్యక్తిని కరిశ్మ పెళ్లాడబోతూందని వార్త. ఇతను కరిశ్మకు బాల్యం నుంచే తెలుసు. కరిశ్మ తల్లి బబితకు తన కూతుళ్లు సినిమా నటులను వరించటం ఇష్టం లేదు. కనుక ఈ పెళ్లికి తప్పకుండా అంగీకరించొచ్చు. కపూర్లు, బచ్చన్లకు స్నేహితులైన మరో కుటుంబం తాలూకు పెళ్లికి వెళ్లినప్పుడు సంజయ్, కరిశ్మ కలుసుకున్నారు. అతనో డైవర్సీ. ఆ పెళ్లి షాపింగులు మాత్రం అభీ, లోలో (కరిశ్మ ముద్దు పేరు) కలిసే చేశారు మరి!



ఖరీదైన సిగరెట్లు కాలుస్తూ... అన్యూటాను తలుచుకుంటే అసహ్యం వేస్తోంది. ఏం మనిషి? ఏమిటా అస్తిపంజరం?

చలిలో రెండుగంటలు నిల్చుని తిరిగి వచ్చింది అన్యూటా.

నువ్వు పని మానెయ్యి. మరో మనిషిని వెదుక్కుంటాను అన్నాడు స్టెపాన్.

శాలువా తియ్యబోతున్నదల్లా మళ్లీ కప్పుకొని, "ఇందులో కాసింత శక్తి వుంది" అంది రుద్ధకంఠంతో.

"ఎందుకేడుస్తున్నావ్? బలేదానివే. పర్మనెంట్‌గా కలిసి వుంటావనుకున్నావా ఏం?"

అన్యూటా తన వస్తువులన్నీ మూట కట్టుకుంది. స్టెపాన్‌కు జాలిపొంగింది.

"ఏడ్వకు. మరో వారం వుండువుగానిలే."

మళ్లీ కోపం వచ్చింది.

"ఇష్టం లేకపోతే వెళ్లు. నేనేమీ నిన్నాపటం లేదు." అంటూ అరిచాడు.

కళ్లొత్తుకొని, ముక్కుచీది, అన్యూటా మళ్లీ కిటికీ పక్కన స్టూలు మీద కూర్చుది.

"కుడి వూపిరితిత్తికి మూడు భాగాలు. పై భాగం..." అని చదువుతూ పచారు ప్రారంభించాడు వైద్య విద్యార్థి. ■